శృంగారకథ

# ఆమెతో ఓ రాత్రి

కె. వీణారెడ్డి

"మన ఆఫీసులో కొత్తగా జాయినయిన అరవింద భలే కనువిందుగా వుంది కదూ!"

"ఊఁ....

"నేను పలకరిస్తే నవ్వింది గురూ! కాఫీకి రమ్మంటే వచ్చింది కూడా!"

"కాలరెగరెయ్యకురా! కాలూ, కీలూ విరిచి పెట్టగల దిట్ట వున్నాడాపిల్ల కన్నయ్య!"

"అఁ!"

"ఊఁ"

"ప్రతివేళా పరిమళంతో ఘుమఘుమలాడే టైపిస్ట్ పరిమళ ప్రిక్చర్ టైప్ చాలా బావుంటుంది. ఏమంటావ్?"

"ఆవిడ చాలా సీరియస్ టైప్, డేంజరస్ టైప్ అంటాను!"


"అవునూ! స్టెనోగ్రాఫర్ రజని ఫేస్‌కట్, ఫిగరూ ఫర్వాలేదు కదూ? ఫైనల్‌గా ఆవిడ మాటేమిటంటావ్?

"ఆవిడకు పెళ్ళైందంటాను! ఆత్మాభిమానం గల మనిషంటాను"

"ఓ గాడ్!"

"ఓ గాడిదా! ఇహ లేవరా!"

ఖాళీ కాఫీ కప్పు టేబుల్‌పై పెడుతూ, బిల్లు చేతిలోకి తీసుకుంటూ దామోదర్ అక్కణ్ణుంచి లేచాడు కామేశ్వర్ వీపుపై దరువేస్తూ!




హోటల్ నుండి బయటపడ్డ వారి కాళ్ళు బస్టాపువేపుగా అడుగులు వేశాయి.

"ఒరే దామూ!

"ఏమిట్రా కామూ?"

"నిజంగా మన ఆఫీసులోని ఆడాళ్ళంతా అలాంటివాళ్ళే నంటావా"

"ఎలాంటి?"

"అదే! నాలాంటి వాడికూడా పడిపోయే లాంటి...."

"నోర్ముయ్యరా. వెధవ్వాగుడూ నువ్వూను! చిన్ననాటి మిత్రుడివైనా ఈ ఆఫీసుకి నిన్న మొన్న వచ్చినాడివి. నీకన్నా నా కన్నీ బాగా తెలుసు. వొళ్ళు దగ్గర పెట్టుకో! బుద్ధిగా నడుచుకో! వెధవ్వేషాలేసి దేహశుద్ధి చేయించు కోకు"

"ఊహూ! మన ఆఫీసు అందగత్తెల్తో లాభం లేదయితే! బయటి సుందరాంగులే బెటర్ దెన్ నథింగ్!"

"యూ ఆర్ థింకింగ్ రాంగ్!"

"నథింగ్ రాంగ్! అదిగో.... అమ్మాయిల గ్యాంగ్! చూడరా ఆ పంజాబీ డ్రస్ రంజైన ఆ డ్రస్....వెనకా ముందు ఆ బిగుతూ ఆ వయ్యారం.... పైట దాటి పరుగులు పెడుతున్న ఆ పరువం. ఆహా! ఓహో...."

అంటూనే చటుక్కున వాచీ తీసి జేబులో వేసుకుని, వడివడిగా ఆ అమ్మాయి చెంతకు నడిచి, చిన్నగా దగ్గి, స్టయిల్‌గా నిలబడి—

"హలో మేడమ్! వాటీజ్ ద టైమ్ నౌ?"

అంటూ పలకరించాడు. తిరిగిచూసి టైమ్ చెప్పిన ఆమె బస్ రావటంతో పరుగెత్తుకు వెళ్ళిపోవటంతో తానూ వెనక్కి వచ్చేశాడు కామేశ్వర్

"హౌ లౌలీ పర్సనాలిటీ! రియల్లీ మార్వలెస్!"

పరధ్యానంలో పడిపోతూ అమ్మాయిల వళ్ళంతా కళ్ళు చేసుకుచూస్తున్న కామేశ్వర్ బుజాన్ని గిల్లాడు దామోదర్

"ఏమిట్రా? తాగేసేలా ఏమిటా చూపులు?"

"కళ్ళున్నవి అందాల్ని చూట్టానికేరా! వళ్ళున్నది అనుభవించటానికేరా!"

"డామిట్! మరి మనసున్నది?"

కోపంగా ప్రశ్నించాడు దామోదర్.

"అది....అదా జోకొట్టి నిద్రపుచ్చటానికి!"

"ఒరే కామూ! చక్కని రాచబాట వుండగా ఈ డొంకతిరుగుడు బాటలెందుకురా నీకు?"

"అంటే?"

"నీకు పెళ్ళైంది గదురా? ఇల్లూ ఇల్లాలూ వుంది గదురా?"

"ప్చ్!" చప్పరించేశాడు కామేశ్వర్.

"ఏం?"

"నా భార్యంత అందంగా కన్పించదురా! నీకు తెలుసుగా నేనెంత సౌందర్యారాధకుణ్ణో? మరెంత శృంగార పురుషుణ్ణో? బయట కన్పించే ఆడవాళ్ళలోని అందచందాల్లో ఏ ఒక్కటి నా భార్యలో కనపడినా అదృష్టవయిపోయేవాణ్ణి!

> ఆ కల ఎప్పుడొచ్చింది?
>
> "మా ఆవిడ వేడి వేడి గులాబ్ జాంలు చేసి ప్రేమతో ఒక్కొక్కటే నాకు తినిపిస్తుంటే, అప్పుడు నేను చిలిపిగా ఆమె చేయిపట్టి...." చెప్పబోతున్నాడు సీతాపతి.
>
> "సర్లే. ఇంతకీ ఆ కల ఎప్పుడు వచ్చిందో చెప్పు" విసుగ్గా అన్నాడు కృష్ణమూర్తి.
>
> -బాగాపురం నాగేశ్వరరావు.
> (గద్వాల)

గుట్టుగా కాపురం చేసుకుంటూ నెట్టుకొచ్చే వాణ్ణి! కానీ నా ఓట్టు వేరూ, నా పాలబడ్డ రొటీన్ లైఫ్ వేరూరా! అంతా నా ఖర్మ!" సుదురు కొట్టుకున్నాడు.

"సరే నీ ఖర్మ! ముందు నా బస్సొచ్చింది. నే వెళ్తున్నా! టాటా...." అంటూ బస్సెక్కడానికి వెళ్లాడు దామోదర్.

స్నేహితుడికి వీడ్కోలు చెబుతూనే, ఓ అందాలరాశి చేయి పట్టుకుని నిలుచున్న చిన్నారి పాప వైపు చూస్తూ.... "స్వీటీ...." అంటూ నవ్వుతూ తలూపాడు కామేశ్వర్.

"అంకుల్" అంటూ తన చెంతకొచ్చి ఎన్నో కబుర్లు చెప్పిన ఆ పాప ఐస్‌క్రీమ్ వేపు ఆసక్తిగా చూడటం గమనించి ఖరీదైన ఐస్‌క్రీమ్ కొనిపెట్టినా.... కనిపెట్టనట్టే వుండి పోయిన సదరు అందాలరాశి నుండెంతకూ రెస్పాన్స్ రాకపోవటంతో, వెర్రిగా చూస్తుండగానే వాళ్లెక్కిన ఆటో కూడా తుర్రు మనటంతో, చిర్రుమంటూ బుర్ర గోక్కుంటూ 'ఈ శనేశ్వరం బస్సింకా రాదేం?' అనుకుంటూ విసుక్కుంటూన్న కామేశ్వర్ గురించి చెప్పుకుంటూపోతే.... టైం చాలదు. పేజీలూ చాలవు. అందుకే ప్రస్తుతంలో కొద్దాం!

❊ ❊ ❊

ఓ ఆదివారం దామోదర్ గదిలో—

"ఆదేమిట్రా? సెలవురోజుకూడా ఊరికి వెళ్ళలేదా?" దామోదర్ అడిగాడు.

"పరమ బోర్! ఆ పల్లెలో ఏంతోచి చస్తుందిరా"

కామేశ్వర్ జవాబిచ్చాడు మళ్ళీ తనే—

"ఈ బొమ్మ చూశావా! భలే మజాగాఉంది కదూ. ఎన్నిసార్లుచూసినా తనివితీరటం లేదు. ఇంతవరకూ ఇలాంటి ఒక్క ఆడదాంతో నైనా

అర్ధోక్తిలో ఆగిపోతూ చేతిలో పుస్తకంతో మిత్రుడి వేపు ఒరిగాడు కుర్చీలోంచి.

గలగలా నవ్వాడు దామోదర్.

"ఆది బొమ్మరా! పట్టుకోలేని ఆడబొమ్మ! కానీ ఇంతకు మించిన నిజమైన కుందనపు బొమ్మను చూశాను ప్రత్యక్షంగా. ఎంతో శ్రద్ధ ఆవిరించి సృష్టించిన ఆమెను చూసిన నాకే మనసు చలించిందంటే నమ్ము."


దామోదర్ మాటకు అమాంతం కుర్చీలోంచి లేచాడు కామేశ్వర్.

"మెరికలాంటి అందగత్తా? నీ వంటి బుద్దావతారాన్నేఆకట్టుకున్న ఆ సౌందర్యనిధిఎక్కడ నాకిప్పుడే పరిచయం చెయ్యవా!"

"నాకూ నిన్న మొన్ననే తారసపడింది గురూ! ఆమెను చూసినక్షణమే అన్పించింది మన్మథ రూపుడివీ, మహాసరసుడివీ అయిన నీ సరసన చోటుండాల్సిందావిడకేనని, ఏం లాభం? నీకూ పెళ్ళయిపోయింది. ఆమెకూ పెళ్ళయిపోయింది. బ్యాడ్ లక్"

"ఒరే దామూ! నీకు తెలీదురా! పెళ్ళయిన కొందరిఆడవాళ్ళలో అంతర్గతంగా కోర్కెలెన్నో దాగుంటాయిరా!

దీటైన పురుషుడూదిన శృంగార నాగస్వరం ధాటికి తాళలేక తలూపుతుంటాయిరా! వెరీ సింపుల్ ఆమెనోసారి నాకుచూపించు! అదను చూసి పరిచయం కల్పించు చటాప్పల్! ఆపై వ్యవహారం నేను చూసుకుంటాను. ఏమం



టావ్? నీ ప్రాణమిత్రుడికింతోటి సాయం చెయ్యలేవా? మన స్నేహానికీపాటి విలువివ్వ లేవా"

దామోదర్ నవ్వాడు.

"నీ బాధ చూస్తుంటే జాలేస్తుందిరా! కురూపి భార్యతో కుమిలిపోతున్న ఈ శృంగా రజీవుడికీమాత్రం హెల్ప్ చేయలేకుంటే నీకు మిత్రుణ్ణని చెప్పుకునే నేనెందుకురా ఇంక"

"అబ్బ! ఎప్పుడూ నీతిసూత్రాల సుత్తి కొట్టే.నువ్విన్నాళ్ళకు నన్నర్థం చేసుకున్నావ్ రా

థాంక్యూ మై కైండ్ హార్ట్....థాంక్యూ వెరీ మచ్!"

"ఇటాల్ రైట్" మిత్రుడి భుజం తట్టాడు నవ్వుతూ.

❊ ❊ ❊

ఒరే కామూ! ఆ సౌందర్య రాశి పేరు సౌదామిని! రేపు సాయంకాలం ఫ్రెండ్స్‌తో ఇందిరాపార్కు వెళుతుంది. మనం కూడా వెళ్దాం. ముందు నువ్వామెను కళ్ళారాచూడు. నీకు బాగా నచ్చితే ఆపై ఆవిడ నిన్నుచూసి ఓ.కే. చేసే భారం. భాగ్యం నాది. సరేనా"

"ఓ.కే. ఓ.కే. డియర్ ఫ్రెండ్ థాంక్యూ ఎగేన్" దామోదర్ నమాంతం కావలించేసుకున్నాడు కామేశ్వర్

❊ ❊ ❊

సంధ్యా కాంతుల్లో ఇందిరాపార్కంతా కనువిందుగా ఉంది.

నవ్వులూ, తుళ్ళింతలూ, గుబుర్ల మాటున కబుర్లులేని కౌగిలింతలూ వగైరా వగైరాలతో వసందుగా ఉంది. ఆసక్తిగా వుంది ఆత్రంగా వుంది యెదురుచూస్తున్న కామేశ్వర్ మనసుకు.

"ఎక్కడ?ఎక్కడా సుందరాంగి? ఇంకా రాలేదా" పార్కంతా వెతుకుతూ. ఓ వారపచ్చికలో చతికిలబడ్డాడతను చేతిలో ఓ వారపత్రికతో మిత్రుడితో పాటుగా,

నిరీక్షణలోనే కాలం దొర్లిపోవటంతో నిరాశలో పడిపోతున్నాడతను,

అంత....

"హుర్రే" చిన్నగా ఈలవేశాడుదామోదర్ "అదిగో కామూ! ఆమేరా సౌదామిని. ఆతెల్లని దుస్తుల్తో, నల్లని కొప్పున ముడిచిన తెల్లని గులాబితో, చేతిలో వ్యానిటీ బ్యాగ్‌తో.... చూశావా!"

ఏది? ఏదిరా? ఆత్రంగా లేచి నిలబడ్డాడు కామేశ్వర్. ఆ పక్కగా చూడరా వేలెత్తి చూపించాడు దామోదర్ ఆసక్తిగా చూశాడు

చిన్నవిగా

మనవడు:-

తాతా తాతా నీ తల అంతా తెల్ల బడ్డా మీసాలు నల్లగా ఉన్నాయేంటి?

తాత:- అంతే రా బుడుగు తల వెంట్రుకలకంటే మీసాలు 16 ఏళ్ళు చిన్నవిగా అందుకని!

-రిపుంజయరెడ్డి.

(ఎద్దుమైలారం)

కామేశ్వర్ పత్తికాయల్లా విచ్చుకున్నఆకళ్ళతో ఆ మరుక్షణం హుషారుగా భుజాలెగరేశాడు.

"సైడ్ పోజ్‌లో సగం విచ్చిన రోజ్‌లా ఉంది అనుకుంటూపరిశీలనగా చూశాడుమళ్ళీ.

కన్పిస్తున్నది పక్కభాగమే అయినా, కనువిందు చేస్తున్నది రైట్ అట్రాక్టివ్ పర్సనాలిటీ వెరీ రేర్ బ్యూటీ అటు తిరిగి వెళ్ళిపోతోంది. ఓహ్ ఏమని వర్ణించను ఆ నడకల సొంపులు.

ఆ వయ్యారపుటడుగుల కదలికల్లో తూనీగ నడుముకి తూగలేని భారాన్ని పెంచుతూ. తెల్లని చీర చెరగుల మాటున దాగిన....

పాల నురగలు కక్కుతూ అలలు అలలుగా ఉప్పొంగిన సముద్రుడు కప్పేసిన గొప్పనైన సైకత వేదికల పైనం....

వెన్నెల పొదల్ని కప్పుకున్న అరటిబోదెల్లా తెల్లని చీర చెరగు చుట్టుకున్న ఆ తొడల చిన్నెలా....

కామేశ్వర్ గుండెల్లో ఏదో గుబులు! చెట్ల గుబుర్లలో మలుపు తిరిగి కనుమరుగై పోయిన ఆమె సాక్షాత్కారాన్నింకా మనసు ప్రత్యక్షంగా చూస్తూనే ఉంది.

"చీకటి పడబోతోంది. మరింక పదరా వెళ్ళిపోదాం:" మిత్రుడు చేత్తో తట్టడంతో ఉలిక్కిపడ్డాడు.

"ఎంత త్వరగా నన్ను సౌదామినికి పరిచయం చేస్తే అంత మేలురా! మరింక ఆగలేనురా! నా గురించి ఏం చెబుతావో? ఏం చేస్తావో? ఆమె నన్ను కాదనకూడదు. నా కోసం పరుగెత్తుకురావాలి! నా కౌగిట్లో కరిగిపోవాలి! అంతదాకా నీ ఈ మిత్రుడి ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని బిక్కు బిక్కుమంటూ బ్రతుకుతాడు. కాదన్నావంటే మరి దిక్కులేక తారుమని చచ్చూరుకుంటాడు!"

"ఛ ఛ! అంత మాటెందుకురా? నా శాయశక్తులా ప్రయత్నిస్తాను! ఆపై నీ అదృష్టం. ఐ బిలవ్ దట్ యూ విల్ బి సక్సెస్ ఇన్ దిస్ కేస్!"

"థ్యాంక్యూ!"

❊ ❊ ❊

ఓ వారానంతరం.

దామోదర్ చెప్పిన సంగతి విని కళకళలాడింది కామేశ్వర్ వదనం.

"నిండు పున్నమినాటి రాత్రి తన్ని ఇంటికి రమ్మందా?"


మంత్రంలా ఆ మాటే జపిస్తున్నాడు.

"రేపు.... రేపే పూర్ణిమ!"

ఆనందంతో తలమునకలయ్యాడు

ఆమె గురించిన ఊహల్లో మునిగిపోయాడు.

తరచుగా తను వెళ్ళే మూర్తి వాళ్ళ పక్కింట్లో మేడపై గదిలో అద్దెకుండేదా ఆమె! తన్ను చూసిన మొదటిసారే తన అందానికి, పర్సనాలిటీకి ఆమె ఆడమనసు దాసోహమందా? అబ్బ! ఎంత గుట్టుమనిషి? ఇంతదాకా బయటపడలేదు. ఇల్లు మారినా తన్ను చూడలేకపోయినా మనసు మాత్రం మారలేదందా? హౌ లక్కీ ఐయామ్! ఇంతగా



మీ ఊరెళ్ళగానే నా కథ బాగుండని పత్రిక్కి లెటర్ రాయి.. ఆc.!!

తన్ను కోరిన ఆమె ఎంతకూ జ్ఞాపకం రావటం లేదేం?"

జ్ఞాపకాల్లోకి జారిపోయాడు కామేశ్వర్ కాసేపు—

కరెక్ట్! ఆమే ఈమె కావచ్చు. ప్రతిరోజూ మేడమీది కిటికీగుండా ఓ అందాల భరణి ఆసక్తిగా తన వేపు చూడటం, మూర్తిగాడింటికి వస్తూ పోతూ లీలగా తను గమనించాడను కుంటాను. అంతలోనే వాడికి ట్రాన్స్ఫరవటం తనావేపు వెళ్ళపోవటంవల్ల కావచ్చు అది మరుగున పడిపోయుండొచ్చు. అయితేనేం? అదృష్టవంతుడ్ని చెడగొట్టేవారు లేరంటారు. ఆలస్యంగానైనా ఆ అవకాశం తలుపుతట్టింది

ఉత్సాహంతో ఉరకలేసింది కామేశ్వర్ హృదయం.

❊ ❊ ❊

వెన్నెల! వెండి వెన్నెల!

కళ్ళనిండా కందర్ప జీవకళలూ, కాంతులూ కాంక్షలూ!!!

కైశికుని రాకకై కళ్ళింతలు చేసుకుని చూస్తున్న పరిమళాల కలువలా, ధవళ వస్త్ర ధారిణియైన ఆమె ధరణిపై నిలువనంటూ ప్రియా ఇంత జాగేలనంటూ అమాంతంగా అతణ్ణల్లుకిపోయింది.

భరించలేని ఆనందం. అణువణువునా అలవిమీరిన పారవశ్యం!

"నా కోరిక మన్నించి నాకు స్వాగతం పలికిన సౌదా నీ కివే నా కృతజ్ఞతలు! శృంగార రసజ్ఞతలు!" అంటూ తమకంతో ఆమె మొహం నిండా ముద్దులు కురిపించాడు. ఆమె వదనాన్ని దోసిట్లోకి తీసుకున్నాడు కామేశ్వర్

"అబ్బ! ఎంత అందం? అలవోకగా పార్కులో చూశానుగాని ఇప్పుడు స్పష్టంగా చూడగలుగుతున్నాను.

శశిబింబంలా ఈ మోము, హరివిల్లులా కనుబొమ్మలు. వెన్నెల గనుల కనులు, గులాబి బుగ్గల నడుమ గంధమోహిని మొగ్గ మైన ఈ నాసిక, కెంపులొలుకు దొండపండు అధరాలూ....

ఆపై.... నో....నో.... ఆ క్రిందుగా...."

మత్తుగా ఆమె పైట మొత్తం జార్చేశాడు. బింకంగా తలెత్తిన ఆ యవ్వనగిరులు. హస్త స్పర్శకు సుతిమెత్తని పూలగుత్తులు

"సౌదామినీ! నా వసంత యామినీ...." అంటూ ఆమె ఎద మెత్తులపై తలచేర్చి గట్టిగా హత్తుకున్నాడు.

అరవిరి కళ్ళతో అలవోకగా నవ్విందామె! చక్కని ఆ నవ్వు పులుముకున్న చెక్కిలి అందాన్ని మరిపిస్తున్న పొక్కిలి సోయగంపై సున్నితంగా నర్తించాయతడి చేతివ్రేళ్ళు.

అతడి ప్రతి చేష్టకూ పరాకాష్ఠతనొందుతూ తన్మయత్వంతో రతికూజితంలా రవళిస్తూ చెట్టునల్లుకున్న హంసపదీలతలా చుట్టుకుపోయిందతణ్ణి.

చల్లని వెన్నెల వేళ తెల్లని మల్లెలపాన్పుపై తనువు లొదిగి పోయాయి.

కోరిన కోమలి పొందులోని ఆనందాన్ని తనివిదీరా ఆస్వాదిస్తూ శృంగార కళతో ఆమె అందాల అనువును శ్రుతిచేస్తూ ఆమె సొగసు కుసుమాలను కోర్కెల కోవిదారానికి ముడి వేస్తూ గిరిస్రవమై పొంగులు వారుతున్న ఆ అనంగ క్రీడలో మేనులు రెండూ మైమరచి అలా.... అలా.... క్షణాలు.... నిముషాలు....

స్తంభించిన కాలం మళ్ళీ కదలసాగింది.

"మెనీ థాంక్స్ సౌదామినీ!"

పులకలు తేరినగుండెతో తృప్తిగా ఆమెను తనికేసి అదుముకున్నాడతను.

"అబ్బ! వదలండీ!"

"ఊహూ!"

"ప్లీజ్!"

"నావల్లకాదు" మరింత బిగించాడు బాహు బంధాన్ని అంతలో గది తలుపు టకటకమంది

ఉలిక్కిపడ్డాడు కామేశ్వర్.

చేతుల్లోని ఆమె నొదిలేసి దుస్తులు సరిజేసుకోబోయాడు. ఆలోగానే అతడి కళ్ళు రెండూ తెరచుకున్నాయి.

చిత్రంగా చూశాడు.

అతడి చేతుల నడుమ నలుగుతూ నవ్వుతోంది దిండు చిలిపిగా.

❊ ❊ ❊

ఆ మర్నాడు సాయంకాలం....

"ఈరోజే వాళ్ళాయన వెళ్ళాడు క్యాంప్. లైన్ క్లియర్. వంటరిగా ఉందామె నీకోసం చూస్తుంది. ఇంట్లోకి వెళ్ళాక హాలు దాటిన వెంటనే ఎడంవైపున నీలం రంగు కర్టెన్ ఉండే అదే ఆమె పడగ్గది. కలకాదు ఇలలోనే ఆమెతో అందమైన అనుభవం ఈ రాత్రి. ఆల్ ది బెస్ట్!

ఆమె ఇంటిదాకా తోడొచ్చిన దామోదర్ ఆపై వెనుదిరిగి వెళ్ళిపోయాడు.

ఆతురతతో, లయతప్పుతున్న గుండెతో మెల్లగా ఆ ఇంట్లోని ఆ గది తలుపు తట్టాడు కామేశ్వర్.

రాత్రి ఆమెతో గడిపిన కల ఎంత అద్భుతం? ఆకల నిజం కాబోతుంది. అదృష్టవంతుడు.

వలపు వాకిళ్ళకు గడియలు తీసినట్టుగా తలుపులు తెరుచుకున్నాయి. మెరుపు తీగలా తళుక్కుమన్న ఆమె తప్పుకుందా మరుక్షణం ఎంత సిగ్గో.... అటు తిరిగి నిలబడిఉంది.

ఆనాడు పార్కులో తన్నుసమ్మోహితుణ్ణి చేసిన ఆమె బ్యాక్ పోర్షన్.... అవే తెల్లని దేవతా వస్త్రాలూ.... ఎగిసిపడే సముద్రపుటలలూ, మసక వెలుగులో ఆ ఇసుకతిన్నెలూ.... ముద్దులొలుకు సిగముడిలో ప్రీతిగొలుపు శ్వేత గులాబీ....

"సౌదామినీ"

మధురంగా పిలిచాడు మరింక ఆగలేకపోయాడు ఉప్పెనలా ఆమెను చుట్టుముట్టాడు.

"సౌదా.... సౌదామినీ"

తమకంతో ఆమెనుపూర్తిగా తనవేపు తిప్పుకున్నాడు.

ఆ మరుక్షణం అదిరిపడ్డాడు.

"ను.... నువ్వు.... నువ్వు...."

అంతకుమించి మరి నోరు పెగలటం లేదతడికి చిత్రంగా.... బిత్తరగా అయోమయంగా ఆమెను చూస్తున్న కామేశ్వర్‌లో ఆవేశం అడుగంటిపోయింది.

ఏమేమో అడగాలని అస్పష్టంగా అధరాలు అదురుతున్నాయో కదులు తున్నాయో తెలీటం లేదు.


కొంతసేపు నిశ్శబ్దం!

హ్యాండ్ బ్యాగ్‌లోంచి కాగితంతీసి అతడి చేతి కందించిందామె తలొంచుకొనే.

గబగబా మడతవిప్పాడతను.

మైడియర్ రాస్కెల్!

వన్‌మంత్‌బ్యాక్ నీవు లీవ్‌పెట్టి ఊరెళ్ళినపుడు నేను అనుకోకుండా ఓ ఫ్రెండ్ పెళ్ళికి



రాంపల్లికి రావల్సివచ్చింది. అపుడే నిన్ను కలుద్దామని మీ ఇంటికొచ్చాను కానీ నువ్వు ఏదోపనిబడి మరో వూళ్ళావని తెల్సింది. ఇంట్లో వున్న ఆమె సరళ వొదినని, ఐ మీన్ నీ భార్యని(నీ పెళ్ళికిరాని, నీభార్యనుచూడని) నాకప్పుడే తెల్సి ఆశ్చర్యపడ్డాను. నీ మూర్ఖత్వానికి ఎంతో బాధపడ్డాను.

ఆదరణతో, అభిమానంతో ఆతిథ్యమిచ్చి తల్లిని చెల్లిని మరిపించిన ఆమె విశాల నయనాల్లో ఊరుతున్న నీటి చెలమల్ని చూచిచలించిపోయాను.

పెళ్ళాం తప్పతక్కిన ఆడాళ్ళందరూ అందంగా కన్పించే మగాళ్ళలో నువ్వు ఒకడిగా పెరటిచెట్టు మందుకు పనికి రాదనుకున్నావ్‌గాని మంది దృష్టికి రాదని ఎలా అనుకున్నావ్.

నీ వల్ల ఉన్న వూళ్ళో, బంధువుల్లో వదిన విలువ కూడా పడిపోతుందని గ్రహించుకున్నావా?

వ్యవసాయం చేయిస్తూ, అత్తామామలనాదరిస్తూ.... పల్లెలోవున్నా, చదువులేకున్నా సంస్కారమెంతోవున్న తాళిగట్టిన ఆ యిల్లాలు నీకో పల్లెటూరి బైతుగా, అనాకారిగా అన్పించిందా? తనదైనది, తన కందినది ఎంత అందమైందైనా వెగటుగా వుంటుంది కదూ?

తళుకు బెళుకుల బ్యూటీ క్లినిక్‌ల మెరుపులంతగా కానరాని అందాల పుడమిలా, పచ్చదనాల ప్రకృతిలా కళ్ళకక్కట్టే ఆమె సహజ సుందరరూపం, ఆత్మలోని అందం నీకెందుకు కన్పించలేదో!

వైవిధ్యం! కొత్తదనం అంటూ, రసికత్వం శృంగారం అంటూ మగధీరుణ్ణంటూ కాలరెగరేస్తూ మరీ వెర్రివేషాలేస్తున్న నీకు ఆమె.... నీ భార్య (కనుక) అందగత్తె కాదనుకుని అనాదరిస్తున్న నీ కళ్ళు తెరిపించాలనే ఈ చిన్న నాటకం! నేనొచ్చినట్టు, సరళ వదిన్ని చూసినట్టు నీతో చెప్పొద్దని నా ప్లాన్ అంతా ఆమెకు వివరించి, సహకరించమంటే సరేనంది.

పరీక్షల కోసమని ఒక్క మా కజిన్ సిస్టర్ కరుణ తప్ప అంతా పెళ్ళికి వెళ్ళటంతో చెల్లి సాయం కూడా తీసుకుని ఈ పథకం రూపొందించాం.

ఇందిరాపార్కులో సంధ్యాకాంతిలో కాస్తంత ముందూ, పూర్తిగా వెనకపోజులో కట్టూ బొట్టూ తీరే మారిపోయిన వదినను నువ్వు గుర్తించలేదానాడు.

ఆ మర్నాడే ఆమెను ఊరికి పంపి మళ్ళీ ఈ రోజు రప్పించాం. ఇక్కడ జలాన్సిల్లో మునిగితేలుతూ వారాలు, నెలలుగా సరిగా యింటి మొహం చూడని నీకీ సంగతులన్నీ తెలీకపోవటంలో ఆశ్చర్యం లేదురా!

పరాయి ఆడది అనుకుని చూస్తేనేతప్ప సొంత భార్యలో నీకు శృంగారం కన్పించలేదు కదూ?

పొరుగింటి పుల్లకూర మెంటాలిటీగల నీకు, చేతులు కాలాక ఆకులు పట్టుకునే పరిస్థితి రాకూడదనే ఈ తాపత్రయం!

ఓరే కామూ! అద్వితీయ స్త్రీ సౌందర్య జగతిని కామనేత్రంతో కాదురా! రామనేత్రంతో చూడరా. అప్పుడు.... అప్పుడు తెలుస్తుందిరా అందమంటే ఆత్మలో ఉంటుందని

శృంగారమంటే అనుబంధం లోనిదని! అని నేనంటే అవుననే వారుండొచ్చు, కాదనే వారూ ఉండొచ్చు!

అందుకే ఇలా అంటున్నాను చివరగా, మై డియర్ కామూ!

'గారం లేని శృంగారం శృతి తప్పి శృంగభంగమవుతుందని!"

ఫరెవర్ యువర్
దామూ ❋

